క్లుప్తంగా

కొనుగోలు కేంద్రాల పరిశీలన

చౌటుప్పల్ : మండల పరిధిలోని పెద్దకొండూర్, నక్కలగూడెం గ్రామాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి పరిశీలించారు. రైతులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట పీఏసీఎస్ డైరెక్టర్ గుండెబోయిన రూపమ్మ, మల్లయ్య, సీఈఓ ఎరుకల రమేష్, రైతులు యాస బుచ్చిరెడ్డి, బద్దం పాండురెడ్డి పాల్గొన్నారు.

కంటివెలుగు శిబిరం ప్రారంభం

భువనగిరి : మండలంలోని హన్మాపురం గ్రామంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని బుధవారం సర్పంచ్ ఎడ్ల రాజిరెడ్డి, వైస్ ఎంపీపీ ఏనుగు సంజీవరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకుని అంధత్వ నివారణకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అముదాల రమేష్, కంటి వెలుగు వైద్యాధికారి డాక్టర్ కాంచన, క్యాంపు కో ఆర్డినేటర్ సురేష్ కుమార్, సునంద, సంతోష, అనిత, ఐలమ్మ, జానకి, ప్రమీల పాల్గొన్నారు.

10 నుంచి కబడ్డీ పోటీలు

భూదాన్‌పోచంపల్లి : ఈ నెల 10 నుంచి 12 వరకు గడ్డం లక్ష్మయ్య పంతులు జ్ఞాపకార్థం ఐఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలను నిర్వహించనున్నట్లు ఐఎన్‌టీయూసీ బ్లాక్ అధ్యక్షుడు కుక్క దా నయ్య బుధవారం ఒక ప్రకటనలో తెలి పారు. వివరాలకు 9912430372, 9848919234 నంబర్లను సంప్రదించాలన్నారు.

పట్టణ ప్రజలు సహకరించాలి

మోత్కూరు : పట్టణం కేంద్రంలో చేపట్టిన రోడ్డు వెడల్పు పనులకు పట్టణ ప్రజలు సహకరించాలని మున్సిపల్ కమిషనర్ సి.శ్రీకాంత్ కోరారు. బుధవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ రోడ్డు వెడల్పుకు అడ్డువస్తున్న నిర్మాణాలను యజమానుల తొలగించుకోవాలన్నారు. త్వరలో రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభమవుతాయన్నారు.

ఆత్మీయ సమ్మేళనాన్ని జయప్రదం చేయాలి

తుర్కపల్లి: ఈ నెల 7న మండలంలోని మాదాపూర్‌లో నిర్వహించనున్న ఆత్మీయ సమ్మేళనాన్ని జయప్రదం చేయాలని ఎంపీపీ భూక్య సుశీలరవీందర్‌నాయక్ అన్నారు. బుధవారం మండలంలోని గోగులగుట్ట తండాలో ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశంలో పాల్గొని మాట్లాడారు . ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ బీకునాయక్, మండల అధ్యక్షుడు నరేందర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ నర్సింహరెడ్డి, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు నర్సింహులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బద్దునాయక్, నాయకులు భాస్కర్‌నాయక్, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌కె. బడేసాబ్‌కు సన్మానం

చౌటుప్పల్ : కాంగ్రెస్ పార్టీ లేబర్ సెల్ ఆధ్వర్యంలో నిర్వహించిన మేడే ఉత్సవాల్లో శ్రమ శక్తి అవార్డు పొందిన ఐఎన్‌టీయూసీ మునుగోడు నియోజకవర్గ అధ్యక్షుడు ఎస్‌కె.బడేసాబ్‌ను బుధవారం పట్టణ కేంద్రంలో ఐఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బోయ రామచంద్రం, డివిజన్, లగ్గోని వెంకటేశం, రాజయ్య, చరణ్, ఉపేందర్, యాదగిరి పాల్గొన్నారు.

భట్టి విక్రమార్కకు వినతి

తుర్కపల్లి: బస్వాపురం ముంపు బాధితుల తరఫున పోరాడి వారి సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా చూడాలని కోరుతూ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుడిపాటి మధుసూదన్ రెడ్డి, మండల అధ్యక్షుడు శంకర్‌నాయక్ ఆధ్వర్యంలో ఆలేరు ఇన్‌చార్జ్ బీర్ల అయిలయ్యలో కలిసి బుధవారం సీఎల్‌పీ నేత మల్లు భట్టి విక్రమార్కకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ మోహన్ బాబునాయక్, కానుగంటి శ్రీనివాస్, చాడ భాస్కర్‌రెడ్డి, వినోద్‌నాయక్, మండల మహిళ అధ్యక్షులు ఐనాల చైతన్య మహేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

కర్రె మల్లయ్యకు నివాళి

ఆలేరురూరల్ : మండలంలోని మంతపురి గ్రామానికి చెందిన సీపీఐ సీనియర్ నాయకుడు కర్రె మల్లయ్య బుధవారం అనారోగ్యంతో మృతి చెందాడు. కర్రె మల్లయ్య మృతదేహాన్ని సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో చెక్క వెంకటేష్, కనకయ్య, అయిలి సత్తయ్య, జానమ్మ, పేరపు రాములు, మాజీ సర్పంచ్ చెక్కిల్ల రవి, కర్రె ఎల్లయ్య, పల్లె శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఘనంగా మేడే వేడుకలు

చౌటుప్పల్ : మండల పరిధిలోని దండుమల్కాపురం గ్రామంలో ఆంథోల్ మాత వర్కర్స్ అండ్ డ్రైవర్స్ యూనియన్ ఆధ్వర్యంలో బుధవారం మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మీసాల రవి, ఎం డి.పాష, జావెద్‌ఖాన్, బోయిని లింగస్వామి, అత్తాపురం శ్రీధర్‌రెడ్డి, దోనూరు శ్రీనురెడ్డి, భిక్షపతి, ఆనంగళ్ల మహేష్ పాల్గొన్నారు.

'చెరువు కట్ట మరమ్మతులు చేపడతాం'

బీబీనగర్: మండలంలోని బ్రహ్మణపల్లి గ్రామ పరిధిలో గల తిరుమల కుంట చెరువు కట్ట మరమ్మతులు చేపడతామని ఇరిగేషన్ శాఖ వర్క్ ఇన్‌స్పెక్టర్ శివ ప్రసాద్ అన్నారు. చెరువు కట్టకు పడిన గండిని బుధవారం పరిశీలించారు. వారి వెంట బీజేపీ మండల అధ్యక్షుడు జంగారెడ్డి, పలువురు నాయకులు తదితరులు ఉన్నారు.

పోచంపల్లిలో డీసీసీబీ సేవలు

- ఇటీవల ఉత్తర్వులు జారీ చేసిన ఆర్‌బీఐ డిప్యూటీ జనరల్ మేనేజర్
- ఈ ఆర్థిక సంవత్సరం నుంచే బ్యాంకు సేవలు నిర్వహించేందుకు అనుమతి

భూదాన్‌పోచంపల్లి: పోచంపల్లి ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘానికి (పీఏసీఎస్) జిల్లా కేంద్ర సహకార బ్యాంకు బ్రాంచ్ (డీసీసీబీ) మంజూరైంది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో లాభాల బాటలో నడుస్తున్న పోచంపల్లితో పాటు నల్లగొండ, చిట్యాల, మేళ్లచెరువు, చిట్యాల, చండూర్, రాజాపేట పీఏసీఎస్‌లకు డీసీసీబీ బ్రాంచ్‌లను మంజూరు చేస్తూ ఇటీవల ఆర్‌బీఐ డిప్యూటీ జనరల్ మేనేజర్ ప్రభూతి సామేల్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఆర్థిక సంవత్సరం నుంచే బ్యాంకు సేవలను నిర్వహించేందుకు అనుమతి ఇచ్చింది.

బాసటగా పీఏసీఎస్‌లు

పీఏసీఎస్‌లు రైతులకు కావాల్సిన విత్తనాలు, ఎరువులను అందిస్తూ, ధాన్యం కొనుగోలు చేస్తున్నాయి. అలాగే పరిమిత సంఖ్యలో పంట రుణాలు, మార్టిగేజ్ రుణాలు, రైతుల పిల్లల ఉన్నత విద్యకు అవసరమైన రుణాలు అందజేస్తూ బాసట నిలుస్తున్నాయి. కాగా పోచంపల్లి పీఏసీఎస్ కేవలం ధాన్యం కొనుగోళ్లు, ఎరువుల అమ్మకాల ద్వారా ప్రతి ఏడాది రూ. 26కోట్ల టర్నోవర్ సాధిస్తూ లాభాల బాటలో నడుస్తూ జిల్లాలోనే ఆదర్శంగా నిలిచింది.



పోచంపల్లి పీఏసీఎస్ కార్యాలయం

రైతు చేరువకు బ్యాంకు సేవలు..

మండలంలోని రైతులు ఇప్పటి వరకు తమ ఆర్థిక లావాదేవీలు నిర్వహించాలంటే బీబీనగర్‌లో గల డీసీసీబీ బ్రాంచ్ వెళ్లాల్సి వచ్చేది. బీబీనగర్‌కు వెళ్లలేక చాలా మంది రైతులు పట్టణ కేంద్రంలో ఉన్న ఇతర వాణిజ్య బ్యాంకులపై ఆధారపడేవారు. తాజాగా మంజూరైన డీసీసీబీ బ్యాంకు ద్వారా రైతుల సమస్యలు తొలగి, బ్యాంకు సేవలు అందుబాటులోకి రానున్నాయి. దీంతో మండల రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

రైతుల కల నెరవేరింది



డీసీసీబీ బ్యాంకు మంజూరుతో రైతుల కల నేరవేరింది. ఇక్కపై బీబీనగర్‌కు వెళ్లాల్సిన అవసరం లేకుండా స్థానికంగానే రైతులు తమ ఆర్థిక లావాదేవీలను నిర్వహించుకోవచ్చు. త్వరలో అధికారులు బ్యాంకు నిర్వహణకు భవన పరిశీలన చేయనున్నారు. బ్యాంకు మంజూరు చేయించిన మంత్రులు జగదీశ్‌రెడ్డి, నిరంజన్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి, డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డికి కృతజ్ఞతలు.

– కందాడి భూపాల్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్, భూదాన్‌పోచంపల్లి

కార్మికుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



మాట్లాడుతున్న గౌడిచర్ల సత్యనారాయణ గౌడ్

మోత్కూరు : కార్మికుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని బీఆర్‌ఎస్‌కేవీ నియోజకవర్గ బాధ్యులు గౌడిచెర్ల సత్యనారాయణ గౌడ్, 12వ వార్డు కౌన్సిలర్ కూరెళ్ల కుమారస్వామి అన్నారు. పట్టణ కేంద్రంలో బుధవారం భవన నిర్మాణ కార్మికుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిర్మాణ రంగ కార్మికులకు లేబర్ ఇన్సూరెన్సుకార్డులు ఉచితంగా పంపిణీ చేస్తుందన్నారు. రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన డ్రైవర్ కుటుంబాలకు ప్రమాద బీమా రూ.5 లక్షలు అందించి వారి కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు. అనంతరం పట్టణ బీఆర్‌ఎస్‌కేవీ అధ్యక్షుడిగా జంగ సతీష్, ప్రధాన కార్యదర్శిగా ఆనంద్, ఉపాధ్యక్షుడిగా కూరెళ్ల నాగరాజు, భవన నిర్మాణ పట్టణ అధ్యక్షుడిగా బందెల శ్రీను, ప్రధాన కార్యదర్శిగా కూరెళ్ల చిన్నను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో కూరెళ్ల సైదులు, రమేష్, అశోక్, నాగేష్, గణేష్, యాకమ్మ, పార్వతమ్మ పాల్గొన్నారు.

సర్వాయి పాపన్న, ధర్మభిక్షం విగ్రహాల ఏర్పాటుకు భూమి పూజ

రామన్నపేట : మండలంలోని కొమ్మాయిగూడెం గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న, బొమ్మగాని ధర్మభిక్షం విగ్రహాల ఏర్పాటుకు బుధవారం భూమి పూజ చేశారు. అనంతరం విగ్రహాల ఏర్పాటు కమిటీని గోపగోని క్రిష్ణయ్య, ఎర్ర భిక్షపతిల ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో గీతపనివారలసంఘం జిల్లా కార్యదర్శి ఎర్ర రమేష్‌గౌడ్, కూనూరు ముత్తయ్య, గోపగోని మీనయ్య, బోయపల్లి రామలింగయ్య, ఈశ్వరయ్య, బాలగోని నర్సింహ, వీరమల్ల లింగస్వామి, బోయపల్లి వెంకటయ్య, వీరమల్ల ముత్తయ్య, గోపగోని శంకరయ్య, ఆకిటి సత్తయ్య, వీరమల్ల అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

కనులపండువగా విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలు



పూజలు నిర్వహిస్తున్న నాయకులు

రామన్నపేట : మండలంలోని శోభనాద్రిపురం లో నిర్మించిన సీతారామాలయంలో బుధవారం నవగ్రహ, ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన ఉత్సవాలు కనుల పండువగా నిర్వహించారు. అనంతరం సీతారాముల కల్యాణాన్ని నిర్వహించి భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ కాల్య యామినిశ్రవన్, ఆలయచైర్మెన్ ముక్కాముల దుర్గయ్య, నార్మాక్స్‌మాజీచైర్మెన్ గంగుల క్రిష్ణారెడ్డి, మాజీసర్పంచ్ చంద్రకళశ్రీనివాస్, శేఖర్‌రెడ్డి, ఉపసర్పంచ్ నరేందర్ పాల్గొన్నారు. విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాల్లో మాజీఎమ్మెల్యే వేముల వీరేశం పాల్గొని ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఆయనవెంట గంగుల వెంకటరాజిరెడ్డి, బత్తుల క్రిష్ణగౌడ్, జెల్ల వెంకటేశం,ఎండీ అక్రం, పృథ్వీరాజ్, లింగం, శేఖర్, శేఖర్‌రెడ్డి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఎరుకల నాంచారమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని పిలాయిపల్లిలో బుధవారం ఎరుకల నాంచారమ్మ బోనాల జాతరలో భాగంగా గణపతి హోమం, ఎరుకల నాంచారమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం ఎరుకల నాంచారమ్మ చరిత్ర సీడీ ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కుతాడి రాములు, సురేశ్, రవికుమార్, గోపాల్, మురళి పాల్గొన్నారు.

ఘనంగా ఏఐవైఎఫ్ ఆవిర్భావ దినోత్సవం

యాదగిరిగుట్ట: యాదగిరిగుట్ట పట్టణంలో ఏఐవైఎఫ్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు, ఏఐవైఎఫ్ ఉమ్మడి జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు కళ్లెం కృష్ణ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా సమితి సభ్యుడు బబ్బూరి శ్రీధర్, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యుడు పేరబోయిన పెంటయ్య, సీపీఐ మండల కార్యదర్శి జిల్లా జానకిరాములు, ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పేరబోయిన మహేందర్, మండల అధ్యక్షుడు కంబాల వెంకటేష్, నాయకులు పేరబోయిన బంగారు, అనంతుల నర్సింహ, పాకల పాటి రాజు, శెట్టి నర్సింహ, బండ రాంచందర్, గోపగాని రాజు, కంబాల రాజు, సంగి అరవింద్, కోల హరీష్, తోటకూరి శేఖర్ పాల్గొన్నారు.

వలిగొండ : మండల కేంద్రంలో ఏఐవైఎఫ్ ఆవిర్భావ దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎల్లంకి మహేశ్ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో సుద్దాల సాయికుమార్, ఎర్ర కిరణ్, ఆదిమూలం రమేష్, మచ్చ గిరి, వల్లమాల రాజు, మేడి దేవేందర్, నవీన్, నరేష్ పాల్గొన్నారు.



యాదగిరిగుట్ట : ఏఐవైఎఫ్ జెండావిష్కరణ చేస్తున్న కళ్లెం కృష్ణ

కులవృత్తులకు అధిక ప్రాధాన్యం

ఆలేరురూరల్ : కులవృత్తులకు సీఎం కేసీఆర్ అధిక ప్రాధాన్యం ఇస్తున్నారని గొర్రెల పెంపకందారుల సంఘం జిల్లా డైరెక్టర్ జల్లి నర్సింహులు అన్నారు. బుధవారం ఆలేరు పట్టణ కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గొల్ల కురుమలకు గొర్రెల పెంపకంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గొర్ల కాపరులకు రెండో విడత గొర్రెల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పశు వైద్యాధికారి చైతన్య, నవీన్‌రెడ్డి, గిరి, స్వామి, చంద్రయ్య, సర్పంచ్ లావణ్య, బీరప్ప, మల్లయ్య, రాములు పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జల్లి నర్సింహులు

కార్మిక సమస్యల పరిష్కారానికి ఐఎన్‌టీయూసీ కృషి



ప్రభుత్వాస్పత్రిలో పండ్లు పంపిణీ చేస్తున్న ఐఎన్‌టీయూసీ నాయకులు

చౌటుప్పల్ : కార్మికుల సమస్యల పరిష్కారానికి ఐఎన్‌టీయూసీ కృషి చేస్తుందని ఐఎన్‌టీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బోయ రామచంద్రం అన్నారు. బుధవారం ఐఎన్‌టీయూసీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను బుధవారం పట్టణ కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక ప్రభుత్వాస్పత్రిలో పండ్లు, బ్రెడ్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ డివిజన్, బ్లాక్ అధ్యక్షుడు లగ్గోని వెంకటేశం, శామకూర రాజయ్య, వర్కాల లక్ష్మయ్య, కందగట్ల చరణ్, మలిగె యాదగిరి, డిల్లీ నాగరాజురెడ్డి, పల్లపు మల్లేష్, బోయ లింగస్వామి, బాతరాజు నాగయ్య, అంతటి దేవేందర్, చిర్రబోయిన బాలమల్లేషం పలువురు నాయకులు తదితరులు ఉన్నారు.

భక్తిశ్రద్ధలతో బొడ్రాయి పండుగ



సంస్థాన్‌నారాయణపురం : పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే కూసుకుంట్ల



మోటకొండూర్ : ఆరెగూడెంలో బోనాలు ఎత్తుకుని ప్రదర్శనగా వెళ్తున్న మహిళలు

సంస్థాన్ నారాయణపురం: మండలంలోని సర్వేల్, మర్రిగూడెం, దేవిరెడ్డిబంగ్లా, చిట్టన్నబావి, ఎర్రగుంట గ్రామాల్లో బొడ్రాయి ప్రతిష్ఠాపనోత్సవాలు బుధవారం ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమం జెడ్పీటీసీ వీరమళ్ల భానుమతి, వెంకటేశం, ఈసం యాదయ్య, జంగయ్య, జగన్‌రెడ్డి, ఆంజనేయులు, యాదయ్య, అశోక్, జగత్‌కుమార్ పాల్గొన్నారు.

మోటకొండూర్: మండలంలోని చాడ, ఆరేగూడెం గ్రామాల్లో బొడ్రాయి ప్రతిష్ఠాపనోత్సవాలు బుధవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు మల్గ ఎట్టమ్మ, బాలసిద్దులు, గాజుల దామోదర్‌గౌడ్, గాదెగాని మణిక్యం, ఆంజనేయులు, మల్గ సిద్దులు, శ్రీధర్‌రెడ్డి, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

ఆలేరురూరల్ : అనారోగ్యంతో బాధపడుతున్న ఆలేరు పట్టణ కేంద్రానికి చెందిన ఫొటో గ్రాఫర్ కాసులబాద హరిబాబును బుధవారం ఫొటో గ్రాఫర్ అసోసియేషన్ నాయకులు పరామర్శించారు. రూ. 11 వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో దశరథ, ప్రభాకర్, మధుసుదన్, శ్రీనివాస్, శ్రీనివాస్, భాస్కర్ పాల్గొన్నారు.

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలోని అన్నెపువాడ కాలనీకి చెందిన తెలకలపల్లి చిన్న యాదగిరి మృతి చెందాడు. బీఆర్‌ఎస్ మున్సిపల్ అధ్యక్షుడు, 10వ వార్డు కౌన్సిలర్ బొడ్డుపల్లి కళ్యాణ్‌చక్రవర్తి బుధవారం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం రూ.5 వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాజు, మొరిగాల శ్రీను కళ్యాణ్, ప్రవీణ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు..

మండలంలోని సదర్శాపురం గ్రామానికి చెందిన ఆలకుంట్ల ఇద్దయ్యకు సీఎం రిలీఫ్ ఫండ్ కింద మంజూరైన రూ.27 వేల చెక్కును బుధవారం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కొణతం యాకూబ్‌రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో రమేష్, సర్పంచ్ వర్రె కవితాశ్రీనివాస్, నర్సయ్య పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శుల సమస్యలు పరిష్కరించాలి

బీబీనగర్ : జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డీసీసీ అధ్యక్షుడు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం మండల పరిషత్ వద్ద నిరసన చేపడుతున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులకు ఆయన మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధిలో కీలకంగా పని చేస్తున్న పంచాయతీ కార్యదర్శుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరైందికాదన్నారు. అనంతరం పీపుల్స్ మార్చ్ పాదయాత్రను విజయవంతం చేయాలని కోరుతూ రహదారి బంగ్లాలో కార్యకర్తలతో కలిసి సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకుడు సురకంటి సత్తిరెడ్డి, చెర్కు అచ్చయ్యగౌడ్, సందిగారి బస్వయ్య, పంజాల వెంకటేష్, బద్దం వాసుదేవ్‌రెడ్డి, సత్తయ్యగౌడ్ పాల్గొన్నారు.

భువనగిరి : జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ అన్నారు. పంచాయతీ కార్యదర్శులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ భువనగిరి ఎంపీడీవో కార్యాలయం ఎదుట చేపట్టిన నిరవధిక సమ్మె బుధవారం కొనసాగింది. ఈ కార్యక్రమంలో నాయకులు అన్నంపట్ల కృష్ణ, సందెల రాజేష్, కార్యదర్శుల సంఘం జిల్లా అధ్యక్షుడు రాజు, కార్యదర్శులు శేఖర్, లోకేష్, అనిల్, వెంకట్, ఉమారాణి, మంజుల, కవిత, అమని, శ్రీనివాస్‌రెడ్డి, సంతోష్, శ్రీకాంత్ పలువురు నాయకులు పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : జూనియర్ పంచాయతీ కార్యదర్శులు చేపట్టిన సమ్మె బుధవారం కొనసాగింది. సమ్మెకు భారత కార్మిక సంఘాల సమైక్య ఐఎఫ్టీయూ, ప్రగతిశీల యువజన సంఘం, పీవైఎల్ నాయకులు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఫ్టీయూ జిల్లా అధ్యక్షుడు గడ్డం నాగరాజు,ఎలగందుల సిద్దులు, పివైఎల్ జిల్లా అధ్యక్షుడు మాలోతు మోతిలాల్, సిద్దేశ్వర్, కుమారస్వామి, మధు, సర్పంచ్ కట్టా సమరసింహ రెడ్డి పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : తమను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ జూనియర్ పంచాయతీ కార్యదర్శులు చేపట్టిన నిరవధిక సమ్మె బుధవారం కొనసాగింది. ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో రంగులతో ముగ్గువేసి బతుకమ్మ ఆడి నిరసన తెలిపారు. అనంతరం అంబేద్కర్ విగ్రహం నుంచి ఎంపీడీఓ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు శివకుమార్, శ్రీనివాస్, రాజశేఖర్‌రెడ్డి, పరమేష్, శ్రీకాంత్‌రెడ్డి, శ్రీకాంత్‌నాయక్, నర్సింహ, నరేశ్, సుభాష్, రజిత, మాధురి, అరుణ, సుమలత, సునిత, అంజలి, సుష్మ తదితరులు పాల్గొన్నారు.



బీబీనగర్ : సమ్మెకు మద్దతు తెలుపుతున్న డీసీసీ అధ్యక్షుడు కుంభం అనిల్ కుమార్ రెడ్డి

రామన్నపేట : జూనియర్ పంచాయతీ కార్యదర్శులు చేపట్టిన సమ్మె బుధవారం ఆరో రోజుకు చేరింది. సమ్మెలో భాగంగా జూనియర్ పంచాయతీ కార్యదర్శులు కళ్లకు గంతలు కట్టుకుని నిరసన వ్యక్తం చేశారు.వంటావార్పు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో అధ్యక్ష, కార్యదర్శులు చంద్రశేఖర్, శిరీష, స్వరూప, అయ్యపురెడ్డి, పవన్‌కుమార్, వేణు, నరేష్, రమాదేవి, మహేష్, పావని, లావణ్య, ఉమాశంకర్, వెంకటేష్, విఠల్ పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం: సమస్యలు పరిష్కరించాలని కోరుతూ జూనియర్ పంచాయతీ కార్యదర్శులు చేపట్టిన నిరవధిక సమ్మె బుధవారం కొనసాగింది. సమ్మెకు కారోబార్ల సంఘం నాయకులు చంద్రకాంత్, యాదయ్య, సుధాకర్, జంగయ్య, సౌజన్య, స్వామి, నరేష్ తదితరులు మద్దతు తెలిపారు. కార్యక్రమంలో బోయిన వెంకటేష్, అమరేందర్, మమత, సుభాష్, పాండు, నరేష్, లక్ష్మి, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, గంగారాం, శ్రీశైలం, సతీష్, చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వలిగొండ : జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమస్యలు పరిష్కరించాలని జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వీసం నరేందర్ అన్నారు. మండల కేంద్రంలో బుధవారం జూనియర్ పంచాయతీ కార్యదర్శులు వంటా వార్పు కార్యక్రమం నిర్వహించి నిరసన తెలిపారు. ఈ కార్యమంలో శ్రీనివాస్, శివ, నవనీత, హుస్సేన్, సైదులు, ప్రవీణ్, స్వరూప, శ్రీశైలం , స్వప్న, విజయ్, మత్స్యగిరి పాల్గొన్నారు.



గుండాల : కళ్లకు గంతలు కట్టుకుని నిరసన తెలుపుతున్న పంచాయతీ కార్యదర్శులు

మోటకొండూర్ : జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన నిరవధిక సమ్మె మండలంలోని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట బుధవారం కొనసాగింది. సెమ్మె ఉపాధిహామీ సిబ్బంది మద్దతు తెలిపారు. కార్యక్రమంలో ఏపీఓ అరుణ, మల్లేష్, అలివేలు, సాయి, అనిల్, అశోక్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

గుండాల : జూనియర్ పంచాయతీ కార్యదర్శులు తమ డిమాండ్లను నెరవేర్చాలని కోరుతూ చేపట్టిన సమ్మె బుధవారం కొనసాగింది. సమ్మెలో భాగంగా జూనియర్ పంచాయతీ కార్యదర్శులు కళ్లకు గంతలు కట్టుకుని మోకాళ్లపై కూర్చుని నిరసన తెలిపారు. అనంతరం వంటా వార్పు కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు కె.శ్రీనివాసాచారి, ఎం .రాజు, బాలలక్ష్మి, డి.రాజు, ప్రియాంక, విజయ, సరిత, సైదులు, రమేష్, నూరోద్దీన్, మధు, మౌనిక, నాగరాజు, రాంనాయక్ పాల్గొన్నారు.

తుర్కపల్లి: జూనియర్ పంచాయతీ కార్యదర్శులు చేపట్టిన సమ్మె బుధవారం కొనసాగింది. సమ్మెకు బీజేపీ రాష్ట్ర నాయకుడు పడాల శ్రీనివాస్ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూనియర్ పంచాయితీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పడాల వనితశ్రీనివాస్, నరేందర్‌నాయక్, కానుగంటి భాస్కర్, యూనియన్ అధ్యక్షుడు దార మహేందర్, కార్యదర్శులు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో మోత్కూరు గీత సొసైటీ ఆధ్వర్యంలో బుధవారం సీఎం కేసీఆర్, ఆబ్కారీ శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మార్కెట్ చైర్మన్ కొణతం యాకూబ్‌రెడ్డి మాట్లాడుతూ గీతకార్మికులు ప్రమాదవశాత్తు మృతి చెందితే రూ.5లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం హర్షణీయమన్నారు. కార్యక్రమంలో గీత సొసైటీ అధ్యక్షుడు బీసు సత్తయ్య, మాజీ మార్కెట్ చైర్మన్ చిప్పలపల్లి మహేంద్రనాథ్, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యుడు గనగాని నరసింహ, రైతు బంధు గ్రామ కోఆర్డినేటర్ దబ్బెటి రమేష్, సొసైటీ డైరెక్టర్లు కృష్ణ, భిక్షం, మరాటి నరసింహ, మొదెల్ల కృష్ణ, మొరిగాల రాజయ్య, ఎడ్ల చంద్రయ్య, మొరిగాల వెంకన్న, శ్రీను పాల్గొన్నారు.

రామన్నపేట : గీత కార్మికుల కోసం రూ. 5లక్షల బీమా పథకాన్ని ప్రభుత్వం ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ కుంకుడుపాముల గ్రామంలో బుధవారం సర్పంచ్ బొక్క యాదిరెడ్డి, ఎంపీటీసీ ఏనుగు పుష్పావెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ కేసీఆర్ పాలనలో అన్నివర్గాల ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాధవరెడ్డి, బీఆర్‌ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు పులిగిల్ల పరమేష్, గౌడ సంఘం లింగయ్య, పరశురాములు, వెంకటయ్య, అంజయ్య, లక్ష్మయ్య, మహేష్ పాల్గొన్నారు.



మోత్కూరు : కేసీఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం చేస్తున్న నాయకులు

గుండాల : గీత కార్మికుల కోసం బీమా పథకం ప్రకటించడం హర్షణీయమని గౌడ సంఘం రాష్ట్ర నాయకుడు గూడ మధుసూదన్ గౌడ్ అన్నారు. బుధవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ సీఎం కేసీఆర్ గీత కార్మికుల సంక్షేమం కోసం కృషి చేస్తున్నారన్నారు.

దాతల సహకారం అభినందనీయం



అదనపు తరగతి గదులను ప్రారంభిస్తున్న ఎంపీపీ, ట్రస్ట్ ప్రతినిధులు

బీబీనగర్ : ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి దాతలు చేస్తున్న సహకారం అభినందనీయమని ఎంపీపీ యర్కల సుధాకర్‌గౌడ్ అన్నారు. బుధవారం మండలంలోని మక్తా అనంతారం గ్రామంలో ప్రాథమిక ఉన్నత పాఠశాలలో దుర్గాప్రసాద్ ధనుక చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధి అభిషేక్ ధనుక సహకారంతో రూ. 26లక్షలతో నిర్మించిన అదనపు తరగతి గదులు, టాయిలెట్లను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రౌండ్ టేబుల్ చైర్మన్ రషీల్ జాహిర్, ప్రాజెక్ట్ కన్వీనర్ విషన్, ట్రస్ట్ సభ్యులు రమేష్, జితేందర్ సింగ్, ముకుంద, వినిత్, సర్పంచ్ లావణ్యశ్రీనివాస్, ప్రధానోపాధ్యాయులు రామరాజు, ఎస్ఎమ్‌సీ చైర్మన్ వెంకటేష్ పలువురు నాయకులు తదితరులు తదితరులు పాల్గొన్నారు.

వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

రామన్నపేట : వైద్య శిబిరాలను కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ కన్నెబోయిన జ్యోతీబలరాం, సర్పంచ్ పిట్ట క్రిష్ణారెడ్డి అన్నారు. . బుధవారం కక్కిరేణి గ్రామంలో కామన్ సర్వీస్ సెంటర్ హైదారాబాద్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ లేబర్ కార్డు కలిగిన కార్మికులకు లేబర్ కమీషనర్ 24అంశాలపై శిక్షణ ఇవ్వడంతోపాటు సహజ మరణం పొందితే రూ. 1.30లక్షలు, ప్రమాదవశాత్తు మరణిస్తే రూ 6.30లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రామన్నపేట ఏఎల్‌ఓ కార్యాలయ అధికారి సీహెచ్ యాదయ్య, సీఎస్‌సీ జిల్లా కోఆర్డినేటర్ గణేష్, మధు, సుభాస్‌చంద్రబోస్, వేముల సైదులు, రమేష్, రామక్రిష్ణ, మహేందర్, అరూరి దామోదర్ పాల్గొన్నారు.



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

భువనగిరి : జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి కోల్పుల వివేకానంద, రాష్ట్ర నాయకుడు పుప్పాల మట్టయ్య డిమాండ్ చేశారు. టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద రిలే నిరాహారదీక్ష చేపట్టారు. దీక్షకు బీఎస్పీ రాష్ట్ర నాయకుడు బట్టు రామచంద్రయ్య, డీసీసీ అధ్యక్షుడు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి, సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు పేరబోయిన నర్సింహులు, ప్రధాన కార్యదర్శి ముత్యాల జలంధర్, ఉపాధ్యక్షుడు పాక జహంగీర్, కోశాధికారి రఫీ, నాయకులు సురేష్, నాగాచారి, కుమారస్వామి, లావణ్య, అనూష పలువురు జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేపై అసత్య ఆరోపణలు చేయడం తగదు

యాదగిరిగుట్ట: ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్ రెడ్డిపై కాంగ్రెస్ నేత బీర్ల అయిలయ్య నిరాధారణ ఆరోపణలు చేయడం తగదని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు కర్రె వెంకటయ్య అన్నారు. పట్టణంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డికి 70ఎకరాల్లో ఫామ్ హౌస్ ఉందని, రియల్ ఎస్టేట్ వ్యాపారులు గొంగిడి ట్యాక్స్ కడుతున్నారని చేసిన ఆరోపణలపై బీర్ల అయిలయ్య బహిరంగ చర్చకు రావాలని సవాల్ విసిరారు. సమావేశంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఎరుకల సుధా, జెడ్పీటీసీ తోటకూరి అనురాధ, సర్పంచ్ తోటకూరి బీరయ్య, వైస్ చైర్మన్ కాటంరాజు, కౌన్సిలర్లు బూడిద సురేందర్, తాళ్ళపల్లి నాగరాజు, వెంకటయ్యగౌడ్, బీర్ల మహేష్, ఆవుల సాయి యాదవ్, ఎరుకల హేమేందర్‌గౌడ్, భరత్‌గౌడ్, కవిడే మహేందర్, గడ్డం చంద్రంగౌడ్, సిద్దులు తదితరులు పాల్గొన్నారు.

'ప్రభుత్వ విప్‌ను విమర్శించే స్థాయి బీర్ల అయిలయ్యకు లేదు'

యాదగిరిగుట్ట రూరల్: ప్రభుత్వ విప్ గొంగిడి సునీతను విమర్శించే స్థాయి బీర్ల అయిలయ్యకు లేదని బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు వంటేరు సురేష్ రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. నిరాధారణ ఆరోపణలు చేస్తే బీఆర్‌ఎస్ నాయకులు ఊరుకోరన్నారు. మాసాయిపేట గ్రామంలో 726 సర్వే నంబర్‌లో అక్రమంగా భూములను అమ్ముకున్న చరిత్ర బీర్ల అయిలయ్యదని ఆరోపించారు.